ఆధిపత్యపోరు

అన్ని జిల్లాల్లోనూ టిడిపి గ్రూపుల విభేదాలు

ప్రజాశక్తి యంత్రాంగం

ఎన్నికలు సమీపిస్తున్న కొద్దీ అధికార తెలుగుదేశం పార్టీలో విభేదాలు రచ్చకెక్కుతున్నాయి. విశాఖ జిల్లా టిడిపిలో తొలి నుండీ మంత్రులు అయ్యన్నపాత్రుడు, గంటా శ్రీనివాసరావుల మధ్య అధికారుల బదిలీలు, జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ కమిటీ నియామకం తదితర విషయాల్లో ఆధిపత్య పోరు నడిచింది. భూ కబ్జాల విషయంలో మంత్రి అయ్యన్న పరోక్షంగా గంటాను టార్గెట్ చేశారు. ఇటీవల భీమిలి సీటు విషయంలో ఎంపీ ముత్తం శెట్టికి, మంత్రి గంటాకు మధ్య దూరం పెరిగింది. బహిరంగ విమర్శలు చేసుకోకపోయినా వేర్వేరుగా రైల్వే జోన్ సాధనకోసం కార్యక్రమాలు నిర్వహించారు. ఇటీవల ఎమ్మెల్యే కిడారి సర్వేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే సివేరి సోమ హత్యలు, టిడిపి సీనియర్ నేత, ఎమ్మెల్సీ ఎంవివిఎస్ మూర్తి మరణంతో ఎవరికి వారే యమునా తీరు అన్నట్లుగా ఉన్నారు.

- పశ్చిమగోదావరి జిల్లాలో ఏలూరు ఎంపీ మాగంటి బాబు, చింతలపూడి నియోజకవర్గ ఎంఎల్ఎ పీతల సుజాత, ఎంపీ బాబు అనుచరులు రెండు గ్రూపులుగా విడిపోయారు. ఎఎంసి ఛైర్మన్ పదవి ఎవరికి కట్టబెట్టాలనే దానిపై ఇరు గ్రూపులు పట్టుదలకు పోవడంతో ఆ పదవిని భర్తీ చేయలేని పరిస్థితుల్లోకి అధిష్టానం వెళ్లిపోయింది. మంత్రులు ప్రతిపాటి పుల్లారావు, పితాని సత్యనారాయణ సయోధ్య కుదర్చడానికి ప్రయత్నించినా ఫలితం కన్పించలేదు. పోలవరంలో ఎంఎల్ఎకు వ్యతిరేకంగా తమకు తెలియకుండా మాగంటి బాబు పార్టీ వ్యవహారాలు నడుపుతున్నారని ఎమ్మెల్యే ఎం శ్రీనివాసరావు వర్గీయులు చెపుతున్నారు. దెందులూరు ఎంఎల్ఎ చింతమనేని ప్రభాకర్, చింతలపూడి ఎంఎల్ఎ పీతల సుజాత మధ్య విభేదాలు తీవ్రస్థాయిలో ఉన్నాయి.
- తూర్పుగోదావరి జిల్లా పెద్దాపురంలో హోం మంత్రి చినరాజప్ప, బొడ్డు భాస్కర రామారావుల మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమనే స్థాయిలో విభేదాలు సాగుతున్నాయి. ప్రత్తిపాడులో డిసిసిబి ఛైర్మన్ వరుపుల రాజా, స్థానిక ఎంఎల్ఎ వరుపుల సుబ్బారావు (తాతా మనవళ్లు) మధ్య అంతర్గత, ఆధిపత్య పోరు సాగుతోంది. కాకినాడ సిటీలో ఎంఎల్ఎ కొండబాబు, ఉప ముఖ్యమంత్రి చిన రాజప్ప మధ్య పోరు అధిష్టానం వద్దకు వెళ్లింది.. కాకినాడ ఎంపీ తోట నరసింహానికి జగ్గంపేట, పిఠాపురం, కాకినాడ సిటీ, కాకినాడ రూరల్ ఎమ్మెల్యేలు ఎవరితోనూ సఖ్యత లేదు. పిఠాపురంలో ఎమ్మెల్యే వర్మకు, స్థానిక మున్సిపల్ చైర్మన్ కరణం చిన్నారావు మధ్య అనైక్యత కొనసాగుతోంది. తునిలో జగ్గంపేటలో వైసిపి నుంచి టిడిపికి మారిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, ఎంపీ తోట నరసింహం మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గు మనేలా విభేదాలున్నాయి. రాజమహేంద్రవరం, రంపచోడవరంల్లో టిడిపి టిక్కెట్ ఆశిస్తున్న వారంతా ఎవరి గ్రూపును వారు పోషిస్తున్నారు.
- ప్రకాశం జిల్లాలో అధికారంలోకి రాకముందు నుంచే నేతల మధ్య ఉన్న విభేదాలు, గ్రూపు ఆధిపత్యాలు అధికారం వచ్చాక మరింత ముదిరాయి. సీనియర్ నేత ఎమ్మెల్సీ కరణం బలరాంకూ, పార్టీ జిల్లా అధ్యక్షుడు, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌కూ మధ్య ప్రచ్ఛన్న యుద్ధమే సాగుతోంది. అద్దంకిలో ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్‌ను తీసు కోవడం కరణంకు ఇబ్బందిగా మారింది. బలరాంకు ఎమ్మెల్సీ ఇచ్చాక అద్దంకిలో జోక్యం చేసుకోవద్దని సిఎం చంద్రబాబు చెప్పారు. అయినా అద్దంకి వేదికగా కరణం, గొట్టిపాటి మధ్య ఎప్పుడేం జరుగుతు ందో చెప్పలేని పరిస్థితి. చీరాల్లో ఎమ్మెల్యే ఆమంచి కృష్ణమోహన్, ఎమ్మెల్సీ పోతుల సునీత గ్రూపుల మధ్య సఖ్యతలేదు. సంతనూతలపాడు ఇన్‌చార్జి విజయ్‌కు మార్‌కు వ్యతిరేకంగా మండలస్థాయి నేతలు కొందరు ముఠా కట్టారు. మార్కాపురం ఇన్‌ఛార్జి కందుల నారాయణరెడ్డితో అక్కడ మరో నేత కాశీనాథ్ విభేదిస్తూనే ఉన్నారు.
- నెల్లూరు నగర అభ్యర్థిగా నారాయణ ఖరారయ్యారు. మేయర్ అబ్దుల్ అజీజ్ కూడా తనకు నగర టికెట్ ఇవ్వాలని ముస్లిం పెద్దల ద్వారా సిఎంపై ఒత్తిడి తెస్తున్నారు. నగరంలో 12శాతంమంది ముస్లిములున్నారని, టికెట్ ఇస్తే తాను విజయం సాధిస్తానని దీమాగా చెబుతున్నారు. ఆత్మకూరు నియోజకవర్గంలోనూ బొల్లినేని కృష్ణయ్య, గూటూరు కన్నబాబు గ్రూపుల మధ్య పోరు నడుస్తోంది. తనను కాదని బొల్లినేనికి టికెట్ ఇవ్వొద్దని కన్నబాబు డిమాండ్ చేస్తున్నారు. పార్టీ విజయం సాధించాల ంటే బొల్లినేని గట్టి అభ్యర్థి అని మాజీ మంత్రి ఆదాల ప్రభాకర్‌రెడ్డి అధిష్టానం దృష్టికి తీసుకెళ్లారు. ఉదయగిరి సిట్టింగ్ ఎంఎల్ఎ బొల్లినేని రామారావు, కావ్యకృష్ణారెడ్డి గ్రూపుల మధ్య గొడవలు జరుగు తున్నాయి. గూడూరు, నెల్లూరురూరల్, సూళ్లూరు పేట, కోవూరు, నియోజకవర్గాల్లోనూ అధికార పార్టీ నేతల మధ్య టికెట్ల కోసం వీధికెక్కుతున్నారు.
- ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సొంత జిల్లా అయిన చిత్తూరులో కుప్పం, చంద్రగిరి మినహా మిగిలిన 12 నియోజకవర్గాల్లోనూ ఆశావా హులు రెండు మూడు గ్రూపులుగా ఉండి ముఠా తగదాల్లో మునిగితేలుతున్నారు. పీలేరులో ఇటీవలే టిడిపిలో చేరిన మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి సోదరుడు కిషోర్ కుమార్‌రెడ్డికి టికెట్ ఖరారయిందనే సమాచారంతో అక్కడ టికెట్ ఆశిస్సున్న ఇక్బాల్, రవి ప్రకాష్‌నాయుడు, చింతగింజల శ్రీరామ్‌లు వ్యతిరేకంగా ఉన్నారు. నగరిలో అశోక్‌రాజు, కొరపాటి నరేంద్రబాబు, క్రిష్ణమూర్తినాయుడు, పోతుగుంట విజయబాబులు ఒక్కటై గాలి ముద్దుక్రిష్ణమ నాయుడు కుటుంబానికి వ్యతిరేకంగా. బహిరంగ ంగా సమావేశం నిర్వహించారు. జీడీ నెల్లూరు లోనూ నాలుగు గ్రూపులున్నాయి. చిత్తూరులో సిట్టింగ్ ఎంఎల్ఏ సత్యప్రభకు వ్యతిరేక గ్రూపు సమావేశాలు పెట్టి బహిరంగంగానే విమర్శలు గుప్పించింది.
- అనంతపురంలో ఎంపి జెసి దివాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే ప్రభాకర్‌చౌదరిల మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమనే స్థాయిలో విభేదాలున్నాయి. అనంతపురం పాతూరు రోడ్డు విస్తరణ చేపట్టాలని జెసి దివాకర్‌రెడ్డి, వద్దని ఎమ్మెల్యే పట్టుబడుతున్నారు. కదిరి ఎమ్మెల్యే అత్తార్‌చాంద్‌బాషా, మాజీ ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్‌ల మధ్య విభేదాలతో కదిరి మున్సిపాల్టీలో కౌన్సిలర్లు రెండు గ్రూపులుగా విడిపోయారు. సమాచార శాఖ మంత్రి కాలవ శ్రీనివాసులుపై మాజీ ఎమ్మెల్సీ మెట్టుగోవిందురెడ్డి, ఎమ్మెల్సీ దీపక్‌రెడ్డి బాహాటంగానే అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. మరో మంత్రి పరిటాల సునీత, ధర్మవరం ఎమ్మెల్యే సూర్యనారాయణల మధ్య విభేదాలు తారాస్థాయికి చేరాయి. పలు సందర్భాల్లో ఇరువర్గాల కార్యకర్తలు ఫ్లెక్సీల విషయంలో ఘర్షణ లకు దిగారు. పెనుకొండ ఎమ్మెల్యే పార్థసారథి, ఎంపీ నిమ్మల క్రిష్టప్ప మధ్య కూడా విభేధాలు నెలకొన్నాయి. శింగనమల నియోజకవర్గంలో ఎమ్మెల్యే యామినీబాలకు సొంత సోదరుడు అశోక్ నుంచే పోటీ ఎదురవుతోంది. ఇలా రాష్ట్ర వ్యాపితంగా పలు నియోజకవర్గాల్లో ఉన్న అసమ్మతి ఎన్నికల దగ్గర పడే కొద్దీ తీవ్రమయ్యే పరిస్థితి కనబడుతోంది.

కడప జిల్లా ప్రొద్దుటూరులో వరదరాజులరెడ్డికి వ్యతిరేకంగా ర్యాలీ చేస్తున్న తెలుగుదేశం కౌన్సిలర్లు

కడప జిల్లా రాజంపేటలో ప్రభుత్వ విప్ మేడా మల్లికార్జునరెడ్డి, మాజీ మంత్రి పసుపులేటి బ్రహ్మ య్య మధ్య టిక్కెట్ పోరు కొనసాగుతోంది. బద్వేల్ లో వైసిపి నుంచి వచ్చిన ఎమ్మెల్యే జయరాములు, గత ఎన్నికల్లో ఆయన ప్రత్యర్థి అయిన ఎన్‌డి విజయజ్యోతి పోటాపోటీగా ఉన్నారు. మైదుకూరు లో టిటిడి ఛైర్మన్ పుట్టా సుధాకర్‌యాదవ్, కాంగ్రెస్ నుండి వచ్చిన మాజీ మంత్రి డిఎల్ రవీంద్రారెడ్డి మధ్య, కమలాపురంలో మాజీ ఎమ్మెల్యే వీరశివా రెడ్డి, మాజీ మంత్రి పుత్తా నరసింహారెడ్డి మధ్య ఆధిపత్య పోరు సాగుతోంది. రెండేళ్ల కింద ఇసుక రీచ్‌ల విషయంలో వీరశివారెడ్డి, పుత్తా మధ్య తీవ్ర స్థాయిలో పోరు నడిచింది. సర్వరాయసాగర్ ప్రాజెక్టు నీటి విడుదల విషయంలో తలెత్తిన వివాదం నేపథ్యంలో గెట్ టు గెదర్ కార్యక్రమం నిర్వహించి రాజకీయ సెగలు రేకెత్తించారు. ప్రొద్దుటూరులో సిఎం రమేష్ తలపెట్టిన ఉక్కు దీక్షలో ముఖ్యమంత్రి పాల్గొన్నా.. మాజీ ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి హాజరు కాకపోవడం గమనార్హం. జమ్మలమడుగులో మార్కెటింగ్ మంత్రి ఆదినారాయణరెడ్డి, మాజీ మంత్రి రామసుబ్బారెడ్డి మధ్య ఆధిపత్య పోరు నడుస్తోంది. పులివెందుల, రాయచోటిల్లో వర్గ విభేదాలు తీవ్రంగా ఉన్నాయి.

కర్నూలులో అసెంబ్లీ టికెట్ టిజి వెంకటేష్ తన కుమారుడు టిజి భరత్‌కు ఇప్పించుకునేందుకు తీవ్ర ప్రయత్నాలు చేస్తుండడంపై ఎమ్మెల్యే ఎస్‌వి మోహన్‌రెడ్డి వర్గీయులు బహిరంగంగా వ్యతిరేకిస్తున్నారు. ఉప ముఖ్యమంత్రి కెఇ కృష్ణమూర్తి నియోజకవర్గం పత్తికొండలోనూ విభేదాలున్నాయి. ఎపి శాలివాహన ఫెడరేషన్ చైర్మెన్ తుగ్గలి నాగేంద్ర ఉప ముఖ్యమంత్రి కెఇతో నిమిత్తం లేకుండా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి అఖిలప్రియ ప్రాతినిధ్యం వహిస్తున్న ఆళ్లగడ్డలో ఇరిగెల సోదరులు పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్న పరిస్థితి ఉంది. విత్తన అభివృద్ధి సంస్థ చైర్మన్ ఏవి సుబ్బారెడ్డి ఆళ్లగడ్డతో పాటు నంద్యాలలోనూ భూమా అఖిలప్రియకు వ్యతిరేకంగా పార్టీ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. కోడుమూరులో ఎమ్మెల్యే మణిగాంధీ, నియోజకవర్గ ఇన్‌ఛార్జి విష్ణువర్ధన్‌రెడ్డికి మధ్య విభేధాలు తీవ్రంగా ఉన్నాయి.

అంబరాన్నంటిన సిరిమాను సంబరం

అమ్మవారిని దర్శించుకున్న మంత్రులు కళా, సుజయ్‌కృష్ణ, ఎంపి అశోక్

ప్రజాశక్తి– విజయనగరం ప్రతినిధి

ఉత్తరాంధ్రలో ప్రసిద్ధి చెందిన విజయనగరం పైడితల్లి అమ్మవారి సిరిమాను సంబరం మంగళవారం అశేష జనసందోహం మధ్య ఘనంగా సాగింది. మధ్యాహ్నం 3.50 గంటలకు ఈ ఉత్సవాన్ని రాష్ట్ర గనుల శాఖ మంత్రి సుజయ్‌కృష్ణ రంగారావు సిరిమాను రథం తాడులాగి ప్రారంభించారు. సంప్రదాయ నృత్యాలు, కోలాటాలు, పులివేషాలు, యాత్రికుల కేరింతల మధ్య సిరిమాను రథం ముందుకు కదిలింది. సిరిమాను ముందు భాగంలో పాలధార, ఐరావతం, అంజలి రథం, జాలారి వల నడిచాయి. పూజారి బంటుపల్లి వెంకటరమణ రెండోసారి సిరిమాను రథాన్ని అధిరోహించారు. సిరిమాను చదురుగుడి నుంచి కోట ముఖద్వారం వరకూ మూడుసార్లు తిరిగి ప్రజలకు దర్శనమిచ్చింది. ఈ ఏడాది సిరిమాను అధికారుల నిర్ణయించిన సమయం కంటే గంట ఆలస్యంగా ప్రారంభమైనా సకాలంలోనే ప్రశాంతంగా ముగిసింది. ఉత్సవానికి ఉత్తరాంధ్ర జిల్లాల నుంచే కాకుండా ఇతర జిల్లాలు, ఒడిశా, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల నుంచి ప్రజలు తరలివచ్చారు. కోటపైనుంచి విజయనగరం ఎంపి, ఆలయ అనువంశిక ధర్మకర్త పూసపాటి ఆశోక్‌గజపతిరాజు, ఆయన కుటుంబసభ్యులు, మంత్రి సుజయ్‌కృష్ణ రంగారావు, డిసిసిబి బ్యాంక్ భవనంపై నుంచి మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ కుటుంబసభ్యులతోపాటు వైసిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భూమాన కరుణాకర్‌రెడ్డి, ఎమ్మెల్సీ కోలగట్ల వీరభద్రస్వామి సిరిమానును తిలకించారు. అమ్మవారిని దర్శించుకున్న ప్రముఖుల్లో వీరితో పాటు రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి కిమిడి కళా వెంకటరావు తదితరులు ఉన్నారు. డిఐజి శ్రీకాంత్ పర్యవేక్షణలో ఎస్పీ జి.పాలరాజు సిరిమాను బందోబస్తుకు సారథ్యం వహించారు.

కేంద్రం సాయమందించాలి : స్పీకర్

ప్రజాశక్తి– శ్రీకాకుళం

తుపానుకు పడిపోయిన సోంపేట మండలంలోని పూరిల్లును పరిశీలిస్తున్న స్పీకర్ కోడెల శివప్రసాద్

తిత్లీ తుపాను బాధితులను ఆదుకునేందుకు కేంద్ర ప్రభుత్వం తక్షణ సాయం అందించాలని శాసనసభ స్పీకర్ కోడెల శివప్రసాద్ కోరారు. శ్రీకాకుళం జిల్లాలోని తుపాను ప్రభావిత సోంపేట, పలాస, వజ్రపుకొత్తూరు మండలాల్లోని పలు గ్రామాలను మంగళవారం ఆయన పరిశీలించి బాధితుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తుపానుకు వలలు పోయాయని, వాటిని సంపాదించుకునేందుకు రెండు నెలలు పడుతుందని, అంతవరకు బియ్యం సరఫరా చేయాలని మత్స్యకారులు కోరారు. ఈ సమస్యను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి ఆదుకునే ప్రయత్నం చేస్తామని స్పీకర్ వారికి హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తుపానుతో ఉద్దాన ప్రాంతానికి తీవ్రనష్టం వాటిల్లిందన్నారు. కేంద్ర హోంశాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ ఈ ప్రాంతంలో ప్రస్తుతం పర్యటిస్తే నష్టం విలువ తెలుస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పరిస్థితులను కొంత చక్కదిద్దాక వస్తే, వాస్తవ పరిస్థితి అర్థం కాదని తెలిపారు. తుపాను బాధితులను ఆదుకునేందుకు తన కుటుంబం తరుపున రూ.ఐదు లక్షల విరాళాన్ని ప్రకటించారు. అధికార పార్టీకి చెందిన శాసనమండలి, శాసనసభ సభ్యుల తరుపున ఒక నెల వేతనాన్ని తుపాను బాధితులకు విరాళంగా అందజేస్తున్నట్లు తెలిపారు. ప్రతిపక్ష పార్టీల సభ్యులనూ అడుగుతామని, వారు ఇవ్వకుంటే అధికార పార్టీ సభ్యుల జీతాల నుంచే ఇస్తామన్నారు. ఆయన వెంట ఇచ్ఛాపురం ఎమ్మెల్యే బెందాళం అశోక్ ఉన్నారు.

చంద్రబాబును విమర్శించడమే జగన్ పని

కడప జిల్లా టిడిపి అధ్యక్షులు ఆర్ శ్రీనివాసులరెడ్డి

ప్రజాశక్తి – అమరావతి బ్యూరో

రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడుపుతున్న ముఖ్యమంత్రి చంద్రబాబును విమర్శించకపోతే తనకు రాజకీయ భవిష్యత్తు ఉండదని వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి అదొక పనిగా పెట్టుకున్నారని కడప జిల్లా టిడిపి అధ్యక్షులు ఆర్. శ్రీనివాసులరెడ్డి అన్నారు. స్థానిక బందరు రోడ్డులోని టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అభివృద్ధిని చూసి ఓర్వలేకే అధికారపార్టీని విమర్శిస్తూ పబ్బం గడుపుకుంటున్నారన్నారు. జగన్ ఎన్ని పాదయాత్రలు చేసినా చివరికి జైలు యాత్ర తప్పదన్నారు.

ఇ-టెండరును ఆహ్వానించుటకు ప్రకటన

ది ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఇ), విశాఖపట్నం సెంట్రల్ ఎలక్ట్రికల్ డివిజన్, సిపిడబ్ల్యుడి, విశాఖపట్నం వారు ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియా తరపున కాంపోజిట్ కేటగిరిలో సిపిడబ్ల్యుడి అప్రూవ్డ్ మరియు అర్హత వున్న రిజిస్టర్డ్ కాంట్రాక్టర్ల్ నుండి ఆన్‌లైన్ పర్సంటేజ్ బిడ్స్‌ను యీ క్రింది పనులకు ఆహ్వానిస్తున్నారు. 1) విశాఖపట్నం, పాస్‌పోర్టు ఆఫీస్ బిల్డింగ్‌లో ఎల్ఇడి ఆధారిత లైటినింగ్ మరియు ఎనర్జీ ఎఫిసియంట్ ఎక్విప్‌మెంట్స్ (ఫ్యాన్లు & స్ప్లిట్ ఎసిలు) ఏర్పాటు చేయుట. **ఎన్ఐటి నెం.42/ఇఇ(ఇ)/విసిఇడి/ఇ-టెండర్/2018-19,** అంచనా విలువ : **రూ.13,73,169/-,** ధరావత్తు సొమ్ము : రూ.27,463/-, పూర్తి చేయుటకు వ్యవధి : 2 నెలలు, **బిడ్ సమర్పించుటకు ఆఖరి తేది & సమయం : 31-10-2018న 15:00 గం.ల వరకు. 2)** విశాఖపట్నం, దువ్వాడ, విఎస్ఇజెడ్ క్యాంపస్ వద్ద పాడైపోయిన స్ట్రీట్‌లైట్ ఫిక్చర్స్ మరియు కాలిపోయిన సర్వీసు కేబుల్‌లను రీప్లేస్ చేయడం. **ఎన్ఐటి నెం.43/ఇఇ(ఇ)/విసిఇడి/ఇ-టెండర్/2018-19,** అంచనా విలువ : **రూ.7,20,098/,** ధరావత్తు సొమ్ము : రూ.14,402/-, పూర్తి చేయుటకు వ్యవధి : 2 నెలలు, **బిడ్ సమర్పించుటకు ఆఖరు తేది మరియు సమయం : 31-10-2018న 15:00 గం.ల వరకు.**

బిడ్ ఫారంలకు మరియు ఇతర వివరాల కొరకు వెబ్‌సైట్ www.tenderwizard.com/cpwd నుంచి పొందవచ్చు. ప్రెస్ యొక్క నోటీసు కూడా www.eprocure.gov.in లో లభ్యమవుతుంది.

నిష్పక్షపాతంగా ఎన్నికలు !

- ఓటింగ్ శాతం పెంపుపై దృష్టి పెట్టండి
- జిల్లా ఎన్నికల అధికారులకు సిఇసి ఆదేశం

ప్రజాశక్తి – హైదరాబాద్ బ్యూరో

నిష్పక్షపాతంగా ఎన్నికలు నిర్వహించేందుకు అవసరమైన అన్ని ముందస్తు చర్యలు చేపట్టాలని కేంద్ర ఎన్నికల కమిషనర్ ఓం ప్రకాశ్ రావత్ జిల్లా ఎన్నికల అధికారులను ఆదేశించారు. తెలంగాణలో ఎన్నికల ఏర్పాట్లు సమీక్షించేందుకు సోమవారం హైదరాబాద్ వచ్చిన చీఫ్ ఎలక్షన్ కమిషనర్ ఓం ప్రకాశ్ రావత్ నేతృత్వంలోని ఉన్నతస్థాయి బృందం మంగళవారం తాజ్‌కృష్ణ హోటల్‌లో డిఇవొ, ఎస్పీలతో సమావేశమయింది. ఉదయం 11గంటల నుంచి రాత్రి 9గంటల వరకు జరిగిన సమావేశంలో ఎన్నికల కోడ్, నామినేషన్ల ఘట్టం, పోలింగ్, రీ పోలింగ్, కౌంటింగ్, గెలిచిన అభ్యర్థుల ప్రకటన, తదితర అంశాలపై జిల్లా అధికారులకు ఇసి దిశా నిర్దేశం చేసింది.జిల్లాల వారీగా సమీక్షించింది. రాష్ట్రంలో ఎన్నికల ఏర్పాట్లపై ఈసీ సంతృప్తి వ్యక్తంచేసింది. తుది ఓటర్ల జాబితా విడుదలకు అధికారులంతా రేయింబవళ్ళు కష్టపడి పనిచేశారని రావత్ కితాబిచ్చారు. మరింత శ్రద్ధతో ఎన్నికల ప్రక్రియ ముగిసే వరకు పనిచేయాలన్నారు. ఎన్నికలకు సంబంధించి ఏ చిన్న అంశాన్ని కూడా నిర్లక్ష్యం చేయవద్దని సూచించారు. పోలింగ్‌బూత్ స్థాయి వరకు అవగాహనతో ఉండాలన్నారు. ఓటర్ల జాబితాపై ఫిర్యాదులు అందుతున్నాయని, లోపాలను సరిచేయాలని సూచించారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించాలని ఆదేశించారు. ప్రతి రోజు జిల్లా అధికారులతో సమీక్షించాలని సిఇవొ రజత్ కుమార్‌కు సూచించారు. నగదు సీజ్ చేసే విషయంలో ప్రజలకు అవగహన కల్పించాలని ఈసీ ఆదేశించింది. ఎన్నికల బందోబస్తు, సమస్యాత్మక ప్రాంతాల్లో చేపట్టాల్సిన చర్యలను రావత్ జిల్లా ఎస్పీలకు వివరించారు. ఎన్నికల కోడ్‌ను పకడ్బందీగా అమలు చేయాలని ఆదేశించారు. బుధవారం ఆదాయ పన్ను, వాణిజ్య పన్నులు, ఎక్సైజ్ అధికారులు, బ్యాంకర్లు, పోలీస్ నోడల్ అధికారులతో ఈసీ బృందం సమావేశమవుతుంది. అనంతరం సిఎస్ ఎస్‌కె జోషితో సమావేశం నిర్వహిస్తారు.

రుణాల పంపిణీకి మెగా మేళాలు

ప్రజాశక్తి – అమరావతి బ్యూరో

ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీ, కాపుతో పాటు ఇతర కార్పొరేషన్‌ల ద్వారా లబ్ధిదారులకు రుణాలను పంపిణీ చేసేందుకునాలుగు రాష్ట్ర స్థాయి గ్రౌండింగ్ మేళాలు నిర్వహించాలని ప్రభుత్వం భావిస్తోంది. అక్టోబర్ 25 నుంచి 31 లోపల మొదటిది, నవంబర్ 25 నుంచి 30 లోపల రెండోది, డిసెంబర్ 15 నుంచి 20 తేదీ లోపల మూడోది, 2019 జనవరి 25 నుంచి 31తేదీ లోపల నాలుగో మెగా మేళా నిర్వహించేందుకు రంగం సిద్ధం చేస్తున్నారు. రాష్ట్ర స్థాయి కార్యక్రమాలకు ఎస్సీ కార్పొరేషన్ విసి, ఎండిని నోడల్ అధికారిగాను, ఎస్ఎల్‌బిసి కన్వీనర్‌తో పాటు పశుసంవర్ధక శాఖ సంచాలకులు, ఇతర సంక్షేమ శాఖల కార్పొరేషన్‌ల ఎండిలు సభ్యులుగా వ్యవహరించనున్నారు. జిల్లా స్థాయిలో నోడల్ అధికారిగా జాయింట్ కలెక్టర్-2, బ్యాంకుల లోన్ డిస్పర్స్ మేనేజర్లు, పశుసంవర్ధక శాఖ సంయుక్త సంచాలకులు, కార్పొరేషన్‌ల ఇడిలు సభ్యులుగాను, మండల స్థాయిలో నోడల అధికారిగా మండల నోడల అధికారులు, సభ్యులుగా ఎంపిడివోలు, పశు సంవర్ధక శాఖ అధికారులు, బ్యాంకు మేనేజర్లు వ్యవహరించనున్నారు. ఈ మేరకు సాంఘిక, గిరిజన సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి ఎస్ఎస్ రావత్ ఆధ్వర్యంలో కార్యాచరణ ప్రణాళికలు కూడా సిద్ధం చేసినట్టు తెలిసింది.

రూ.4.91 లక్షల పురుగు మందులు సీజ్

ప్రజాశక్తి – వినుకొండ (గుంటూరు జిల్లా)

గుంటూరు జిల్లా బొల్లాపల్లి మండలం గరికపాడులో లైసెన్స్ లేకుండా ఎరువులు, పురుగు మందులు విక్రయిస్తున్న దుకాణంలో విజిలెన్స్ అధికారులు మరగళవారం తనిఖీలు చేపట్టారు. రూ.4.91 లక్షల విలువైన పురుగు మందులను సీజ్ చేశారు. గ్రామంలోని శ్రీహరిహర బాలనాగేంద్ర ట్రేడర్స్ దుకాణాన్ని మొక్కపాటి రామాంజనేయులు, మరో వ్యక్తి కలిసి నిర్వహిస్తున్నారు. ఈ దుకాణానికి గతంలో అనుమతి ఉన్నా దాన్ని పునరుద్ధరించుకోకుండానే విక్రయాలు కొనసాగిస్తున్నారు. ఇది తెలిసిన అధికారులు విజిలెన్స్ గుంటూరు డిఎస్‌పి పివిఎస్ రెడ్డి ఆధ్వర్యంలో దుకాణంలో తనిఖీలు చేపట్టారు. నిర్వాహకునిపై 6(ఎ) కింద కేసు నమోదు చేసినట్లు డిఎస్‌పి తెలిపారు.

ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ లిమిటెడ్
(ఎ.పి. ప్రభుత్వం అధీనంలోనిది)
O/o చీఫ్ ఇంజనీర్ సెంట్రల్ (ఎస్), డో.నం 59ఎ-8/12-4, ఫ్లాట్ నంలు. 501 & 502, ఫస్ట్ టైమ్స్ క్లబ్ వెనుక, వాసవి నగర్, పటమట, విజయవాడ - 520 008. ఇమెయిల్: ce1.apiic@nic.in

ఇ-ప్రొక్యూర్‌మెంట్ నోటీసు

టెండర్ నోటీసు నం.16 నుండి 23/సెఇ(ఎస్)/ఎపిఐఐసి/2018-19, తేది.15-10-2018
చీఫ్ ఇంజనీర్ (సౌత్), ఎపిఐఐసి లిమిటెడ్, విజయవాడ క్రింది పనులకు బిడ్‌లు కోరడమైనది.
టెండర్ నోటీసు నం.16: ఎంఎస్ఎంఇ పార్క్, ఙ్యాణపల్లి (గ్రా), ఓర్వకల్లు (మం), కర్నూలు జిల్లా వద్ద వరద నీటి కాలువల యొక్క నిర్మాణం మరియు సిడి పనులతో సహా అంతర్గత రహదారుల ఏర్పాట్లు. ఇనివి రూ.5,53,82,134.00.
టెండర్ నోటీసు నం.17: గంధ్రాజపల్లి (గ్రా), గంగావరం (మం), చిత్తూరు జిల్లా వద్ద ఎంఎస్ఎంఇ పార్క్ వద్ద వరద నీటి కాలువల యొక్క నిర్మాణం మరియు సిడి పనులతో సహా అంతర్గత రహదారుల ఏర్పాట్లు. ఇనివి రూ.6,31,54,751.00.
టెండర్ నోటీసు నం.18: ఎంఎస్ఎంఇ పార్క్, తంగదంచ (గ్రా), జూపాడుబంగ్లా (మం), కర్నూలు జిల్లా వద్ద వరద నీటి కాలువల యొక్క నిర్మాణం మరియు సిడి పనులతో సహా అంతర్గత రహదారుల ఏర్పాట్లు. ఇనివి రూ.7,45,78,743.00.
టెండర్ నోటీసు నం.19: ఎంఎస్ఎంఇ పార్క్, బోదుమల్లవారిపల్లి (గ్రా), పీలేరు (మం), చిత్తూరు జిల్లా వద్ద వరద నీటి కాలువల యొక్క నిర్మాణం మరియు సిడి పనులతో సహా అంతర్గత రహదారుల ఏర్పాట్లు. ఇనివి రూ.6,60,37,250.00.
టెండర్ నోటీసు నం.20: ఎంఎస్ఎంఇ పార్క్, కొటిపి (గ్రా), హిందూపూర్ (మం), అనంతపూరము జిల్లా వద్ద వరద నీటి కాలువల యొక్క నిర్మాణం మరియు సిడి పనులతో సహా అంతర్గత రహదారుల ఏర్పాట్లు. ఇనివి రూ.9,22,99,299.00.
టెండర్ నోటీసు నం.21: ఎంఎస్ఎంఇ పార్క్, మొలకలదిన్నె (గ్రా), వలసపల్లి (గ్రా), మదనపల్లి (మం), చిత్తూరు జిల్లా వద్ద వరద నీటి కాలువల యొక్క నిర్మాణం మరియు సిడి పనులతో సహా అంతర్గత రహదారుల ఏర్పాట్లు. ఇనివి రూ.2,77,87,664.00.
టెండర్ నోటీసు నం.22: ఎంఎస్ఎంఇ పార్క్ & ఎఎన్, వలమనేరు (Expn), గంగవరం (గ్రా & మం), చిత్తూరు జిల్లా వద్ద వరద నీటి కాలువల యొక్క నిర్మాణం మరియు సిడి పనులతో సహా అంతర్గత రహదారుల ఏర్పాట్లు. ఇనివి రూ.4,22,21,823.00.
టెండర్ నోటీసు నం.23: ఎంఎస్ఎంఇ పార్క్ & రాప్తాడు (గ్రా) &